# అశ్వమేధ యజ్ఞం

1. ఆధ్యాత్మికపరిభాషలో అశ్వము అను పదమునకు గల అర్థమేమి?

జ. అశ్వమనగా సాధారణంగా స్ఫురించే అర్థము గుఱ్ఱము. కానీ వాడుకలు భాషలో దానికి ఆ అర్థము చెప్పుట వాస్తవమే. అయితే ఆధ్యాత్మికపరిభాషలో, ముఖ్యంగా యజ్ఞపరంగా దాని విశిష్ట అర్థమును మరింత లోతుగా వెళ్ళి ఆలోచించాలి. సంస్కృత భాష వ్యాకరణ దృష్ట్యా అశ్వ శబ్దార్థమును పరిశీలించినట్లయితే; 'అశ్+క్వన్', -అశ్నుతే అధ్వానం అశ్నుతే వ్యాప్నోతి- అనగా తీవ్రగతి కలది, మార్గమంతా వ్యాపించునది అని. 'మహాశనో భవతి వ అశ్వః బహు అశ్నాతీతి ఇతి అశ్వినః' - అనగా అధిక పరిమాణములో ఆహారము తీసుకునేది అశ్వము.

దురదృష్టవశాత్తు విదేశీదాడులవల్లనైతేనేమి, వేదసంస్కృతిలో క్రమంగా వచ్చిన పతనమువల్లనైతేనేమి మధ్యయుగంలో యజ్ఞంలో బలి అనే శబ్దము 'జంతుబలి' గా ప్రబలి ప్రజల ఆలోచనలలో గందరగోళ పరిస్థితిని కలిగించుట విచారకరమైన విషయము. ఈ సందర్భంగా పండిత బెనిరామ్‌గారు 'యజ్ఞమీమాంశ' అను తన పుస్తకము నందు మరియు పండితులైన సాత్వలేకర్ గారలు సరైన వివరణ నిచ్చారు. మహాపండితుడు సాత్వలేకర్ తన పుస్తకంలో ఇలా వ్రాశారు. ' మనుష్య శరీరంలో సత్ చింతనము అనే దేవతలు-దుష్ప్రవృత్తులు అనే దానవశువులు ఈ రెండు వుంటాయి. అవి మనిషి శరీరంలో నిరాకారంగా వున్నప్పటికి, సాకారమైనప్పుడు ఇవి బయట కనిపించే జంతువులుగా రూపొందుతాయి. అంటే లోపల ఉన్న పశుభావాలే జీవిని సాకర పశుయోనిలోనికి తీసుకువెళ్తాయి. పశుప్రవృత్తులు అశ్వము వలె శక్తివంతమై సర్వవ్యాపకత్వము పొందినపుడు అశ్వమేధ యజ్ఞాలు చేయబడతాయి. ఈ పశుప్రవృత్తులను లేక దుష్ప్రవృత్తులను బలి ఇవ్వడమే అశ్వమేధయజ్ఞము.

2. మేధ శబ్దమునకు అర్థమేమి?

జ. మేధ శబ్దము యజ్ఞము యొక్క పర్యాయవాచకపదము. వ్యాకరణ శాస్త్ర శబ్ద లక్షణ మాధారంగా 'మేధ' అనే పదము కొన్ని పదములతో సంబంధము కలిగివున్నది. అవి మిథ్, మిద్, మేథ్, మేధ్ ఆది ధాతువులు. వీటి అర్థాలు - కలుపుకొనుట, కలుపుట, తెలుసుకొనుట, ప్రేమించుట, పట్టుకొనుట. మేధ అను పదానికి బుద్ధిబలము, శక్తి, యజ్ఞము మొదలగునవిగా అర్థాలు చెప్పబడ్డాయి.

3. యజ్ఞ మనగా నేమి?

జ. యజ్ఞము అనునది 'య, 'జ','న' అనే మూడు పదముల కలయిక. మనము చేసే ప్రతి పనిలోను ఈ మూడు విధములే దృగ్గోచర మౌతాయి. అవి ఉత్పాదన, ఉపార్జన, వితరణ. అనగా 1. ఉత్పత్తి(య), సంపాదన(జ), పంచుట(న). యజ్ఞము అనే శబ్దము 'యజ్' అనే ధాతువునుండి ఉత్పన్నమైనది. యజ్ అనగా బలి లేక సమర్పించుట. సృష్టిని, ప్రాణికోటిని పెంపొందించే శుభప్రదమైనవేవైనాకూడ సమర్పించడవే యజ్ఞము. పంచభూతాలకి పవిత్రతను పెంపొందించటానికి, ఈ విశాల విశ్వంలో నున్న శక్తులకి ఈ సమర్పణ చేయడము జరుగుతుంది. ఇలా సమర్పించడము ద్వారా పంచభూతాలకీ శక్తి నివ్వడమేకాకుండా, వాటిలో స్వతహాగా వుండే సకల ప్రాణికోటికి స్వచ్ఛత నిచ్చే గుణాలను కూడ ప్రబలము చేయవచ్చు.

4. అశ్వమేధ మనగా అర్థ మేమి?

జ. అశ్వము గతిశీలతకు, శౌర్యపరాక్రమాలకు ప్రతిరూపమైతే, మేధా అనే పదము మేధాశక్తి, శ్రేష్ఠబుద్ధికి ప్రతీక. అందువల్ల అశ్వమేధము యొక్క సహజ అర్థము 'శౌర్యపరాక్రమము, కళ్యాణకరమైన మేధ శక్తుల సంయోగ సంగమము'.

అశ్వము- క్షాత్రశక్తికి, మేధా- బ్రహ్మతేజస్సుకు ప్రతీకయైనపుడు వీటి సంయోగము ఒక పవిత్ర మహత్తరమైన యజ్ఞకర్మగా మారటంలో ఆశ్చర్యమేమున్నది? సునిశిత ఆలోచనావిధానము మరియు శ్రద్ధతో కూడిన పురుషార్థముల కలయిక అది. ఆ పురుషార్థము స్వకేంద్రితము గాక, ఇతరుల హితంకోసం చేసే ప్రయత్నంగా వుండాలి. అది మాత్రమే ఆదర్శవంతమైన సమాజమును, దేశమును నిర్మిస్తుంది. ఈ కారణంగానే దేశనిర్మాణము అశ్వమేధము అని పిలువబడుతుంది.

5. ఈ అశ్వమేధ యాగము చేయవల్సిన అవసరమేమిటి?

జ. ప్రాచీనకాలంలో అంతర్జగత్తును సంస్కరించుకొనుటకు మరియు ఆత్మప్రక్షాళనకు చిన్నచిన్న యజ్ఞములను వుపయోగించేవారు. సామాజిక జీవిత ప్రక్షాళనోద్దేశ్యముతో మహాయజ్ఞములు నిర్వహించబడేవి. అయితే దేశకాల పరిస్థితులను మరియు వాతావరణమును సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సివచ్చినపుడు విశ్వవ్యాపక స్థాయిలో అశ్వమేధయజ్ఞములు నిర్వహించే సాంప్రదాయము కలదు. ఆవిధంగా యజ్ఞాలను - యజ్ఞము, మహాయజ్ఞము, అశ్వమేధ యజ్ఞము అను 3 భాగాలుగా విభజించడం జరిగినది. వాటియొక్క ప్రభావ పరిమాణం కూడా అదే వరుసలో ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరుగుతుంది. ఈ అశ్వమేధ యాగమునకు మరొక మహత్తరమైన ప్రయోజనమున్నది. విస్తృత అశ్వమేధ యజ్ఞంలో జనప్రభంజనము యొక్క నిద్రాణమైయున్న చైతన్యాన్ని జాగృతము చేయడమే ఆ ఉద్దేశ్యము. మనిషిలోని మేధే అతనిని మిగతాప్రాణులనుండి వేరుచేసి చూపిస్తుంది. ఆ ఆలోచన మనిషికి అంతర్లోచనాన్నిస్తుంది. దీని ఆధారంగానే మనిషి ఒక శాస్త్రవేత్తగా ప్రకృతి రహస్యాలను ఛేదించి ఇతర ప్రాణుల విధిలిఖితములను వశం చేసుకునే దిశలో పురోగమిస్తున్నాడు. మనిషి యొక్క మేధయే సమాజమును నిర్మించినది, పరిపాలనావ్యవస్థను ఏర్పాటుచేసింది మరియు ఈ పృథ్విని సుందరంగా, పరిణతి చెందిన సంస్కృతి-సభ్యతలు గలదానిగా తీర్చిదిద్దుట అనే చమత్కారములను చూపించినది.

ఇంతటి మేధను మేల్కొల్పి సరైన దారిలో పెట్టే ప్రక్రియ కేవలము భౌతిక సాధనాలద్వారా మాత్రమే సాధించాలంటే అది ఎన్నటికీ కాని పని. ఒక నిర్దిష్టమైన పద్ధతిలో ఆధ్యాత్మిక చింతనతో చేసే అనుష్ఠానం వలన మాత్రమే అది సాధ్యపడుతుంది.

6. యజ్ఞం వలన కలిగే ప్రయోజనాలేమిటి?

www.awgpnz.org

జ. చుట్టూవున్న వాతావరణంలో ఆధునిక యుగపు విజ్ఞానము మరియు సాంకేతికపరిజ్ఞానము వలన వుత్పన్నమైన మోహింపజేయు విలాసవంతమైన సంపదలు మన సుఖస్థాయిని, ఒత్తిడిని-కాలుష్యమును పెంచినప్పటికి, నిజానికి అవి మనిషియొక్క చక్కని మనుగడను సవాలు చేస్తే ఎదురునిలిచాయి. ఆధునిక విజ్ఞానము మరియు సాంకేతికపరిజ్ఞానముల వలన మనిషి పొందుతున్న సౌకర్యాలు జీవితమును నిరంతరము సంతోషంతో నింపవు అనే విషయము ప్రపంచానికి మెల్లిమెల్లిగా అర్థమౌతున్నది. నిజానికి ఒత్తిడి, అలసటలతోపాటు మరిన్ని అధికమైన పేరు తెలియని రోగములు, చెప్పలేనంత ఉద్విగ్నత -భయములకు కారణము అత్యంత ఎక్కువైన వాతావరణ కాలుష్యము మరియు పర్యావరణ అసంతులనము. ఇందువలన అవి మనిషి తన జీవితవిధానము, ఆలోచనాసరళిని తీర్చిదిద్దుకోవాల్సిన పరిస్థితి గురించి మరియు చిరకాలము ఆరోగ్యంతో జీవించే రీతిని అలవరచుకొనమనే ఘంటానాదమును వినిపిస్తున్నాయి. ఈ ఉద్దేశ్యమును నెరవేర్చటానికి యజ్ఞాలు అనేవి సనాతన భారతీయ వైదిక విజ్ఞానమునకు భగవంతునిచే ఇవ్వబడిన దివ్యవరదానములు. ప్రాచీన భారతీయ విజ్ఞానముచే అందించబడిన వరము - యజ్ఞము. భౌతిక, వాతావరణ, పర్యావరణ మరియు ఆధ్యాత్మిక స్థాయిలలో కోరుకున్న ఫలితములను పొందటానికి లేదా కోరుకున్న పురుషార్థములను సాధించటానికి ప్రాచీన శాస్త్రవేత్తలైన భారతీయ ఋషులచే వైజ్ఞానికపరంగా యజ్ఞము రూపొందించబడినది. యజ్ఞము సమాజశ్రేయస్సుకోసము నిస్వార్థంగా చేసే సేవకి ప్రతిరూపము. యజ్ఞంలో సమర్పించబడే వస్తువులు మరియు అర్పించే హవనద్రవ్యములు కొన్ని ఓషధీ/రసాయనిక గుణములను కలిగివుంటాయి. ఆ యాగంలో సమర్పించబడే ప్రతి ఆహుతికి జీవకోటికి మేలు చేసే ఔషధగుణా లున్నాయి. పవిత్ర వేదమంత్రోచ్చారణతో కూడిన శబ్దతరంగాలు ఈ గుణాలకి తోడై వాటిని మరింత బలోపేతం చేస్తాయి. అంతేకాదు వాతావరణమును పరమాణుమయ తరంగాలతో నింపుతాయి. ఆ తరంగాల వ్యాప్తే భౌతిక మరియు సూక్ష్మవాతావరణమును శుద్ధిగావిస్తాయి.

యజ్ఞకుండంలో ప్రజ్జ్వరిల్లే పవిత్ర యజ్ఞాగ్ని ఆ యాగకర్తలలోను, ఆచుట్టుప్రక్కలున్నవారి శరీరంమీద మరియు మానసికస్థితి అనగా బుద్ధి మరియు చేతనత్వములలో చాలా ధనాత్మక ప్రభావాన్ని కలిగిస్తుంది. మానవత్వము దైవత్వంగా మారటానికి తోడ్పడుతుంది. యజ్ఞము మానసికస్థితిమీద ప్రభావాన్ని చూపిస్తుంది.

7. ఇంతటి యాగం సఫలం కావటానికి మేము ఏమి చేయగలము?

జ. అశ్వమేధ యజ్ఞము చాలా విస్తృతమైనది. దానిలో అసంఖ్యాక వనరులు మరియు సమయదానము అవసరమౌతాయి. మా వినయపూర్వక ప్రార్థన ఏమనగా ప్రతివొక్కరు మీ సమయదానము లేక అంశదానము(వనరులు) లేక రెంటిని ఈ పుణ్యయజ్ఞ ప్రక్రియకోసము వెచ్చించండి. భిన్న జాతులనుంచి, విభిన్నరీతులనుంచి, వైవిధ్యభరితమైన సామాజిక సాంస్కృతిక పరిస్థితులనుంచి వచ్చిన మనందరికీ కూడా ఈ అద్భుతమైన లోకమే కదా ఆధారము? మన నమ్మకాలు వేరైనప్పటికి మన మందరము ఒకరితో ఒకరము బంధం కలిగివున్నాము మరియు భూమి అని పిలువబడే ఈ అద్భుత గ్రహమ్మీద భాగస్వాములము. విశ్వనాగరికుడిగా మన వనరులను (అంశదానము లేక శ్రమదానము), సమయదానమును విశ్వశాంతి మరియు విశ్వయేకీకరణ లేక ఐక్యత అనే క్రియలలో వెచ్చించి అందులో పాలుపంచుకోవడము మన బాధ్యత. ఇది ఒక దివ్యమైన అవకాశము. నవయుగ అరుణోదయమును సాకారం చెయ్యటానికి అఖిలవిశ్వగాయత్రీ పరివార్-న్యూజీల్యాండ్ వారిచే నిర్వహింపబడుతున్న యజ్ఞములు మరియు మహాయజ్ఞములలో నిండుమనస్సుతో భాగస్వాములయ్యే దివ్యమైన అవకాశము ఇదే. మనమందరము సమిష్టిగా కృషి చేసి భూమిమీద స్వర్గీయ వాతావరణమును నిర్మిద్దాము.

ఒకవేళ మీరు ఈ అశ్వమేధంలో స్వయంసేవకులుగా పని చేయాలనుకున్నా లేక మీ వనరులను వెచ్చించాలనుకున్నా లేదా సమయ-అంశదానాలు రెండూ ఇవ్వాలనుకున్నా మరిన్ని వివరాలకోసం మమ్మల్ని సంప్రదించండి. మీ భాగస్వామ్యం మా సంతోషాన్ని మరింత పెంచుతుంది. కనుక ఈ పుణ్యప్రక్రియలో పాలుపంచుకోవాలనుకుంటున్న మీ అందరికి మా హృదయపూర్వక స్వాగతం.